17

# సూర్య

ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా

గురువారం,14 డిశంబర్ 2023




## మౌంజిపాడు గ్రామంలో వికషిత్ భారత్ సంకల్ప యాత్ర

**పెంటపాడు,మేజర్‌న్యూస్:** భారత ప్రధాని నరేంద్ర మోడీ అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరిస్తూ చేపట్టిన వికషిత్ భారత్ సంకల్ప యాత్ర సోమవారము తాడేపల్లిగూడెం నియోజకవర్గం, పెంటపాడు మండలం మౌంజీపాడు గ్రామంలో జరిగింది. ఈ గ్రామ సభకు ఎంపీడీవో బాలాజీ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధయక్షులు నరిశే సోమేశ్వరరావు మాట్లాడుతూ గత తొమ్మిదిన్నర ఏళ్లుగా భారత ప్రధాని నరేంద్ర మోడీ చేపట్టిన వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి సమగ్రంగా వివరించారు. ప్రధాని మోదీ కేంద్రం ద్వారా అనేక పథకాలను అమలు చేస్తున్నారని స్వచ్ఛభారత్ కార్యక్రమం ద్వారా గ్రామాలను సుందరంగా ఉంచుకోవాలని, ప్రజలందరికీ ఆయుష్మాన్ భారత్, ఉచిత బియ్యం, (గరీబ్ కళ్యాణ్ అన్న యోజన),ఉపాధి హామీ పథకం, ఉచిత గ్యాస్ కనెక్షన్లు, ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన, కేంద్ర ప్రభుత్వ పథకాలు గూర్చివివరించారు.ఈ సభలో పెంటపాడు మండలం బిజెపి , ప్రధాన కార్యదర్శి ఇమ్మంది శీను,ఉండవల్లి



రామకృష్ణ ఆరాధ్యుల అంజి,రాజా బాలాజీ , గ్రామ ప్రజలు భారీ ఎత్తున పాల్గొని ఈ సభని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా కేంద్ర పథకాలను డిజిటల్ వాహనంలో ప్రదర్శించారు.

## ముఖ్యమంత్రి పర్యటనకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

### అధికారులకు ప్రభుత్వ విప్ గ్రంథి శ్రీనివాస్ ఆదేశం



**భీమవరం,మేజర్‌న్యూస్:** ఈ నెల 19వ తేదీ మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి భీమవరం పర్యటన నేపథ్యంలో బుధవారం సాయంత్రం స్థానిక బైపాస్ రోడ్‌లోని గ్రంధి వెంకటేశ్వర రావు ప్రభుత్వ జూనియరు కాలేజీ వెనుక లేఔట్‌లో సభావేదికను, లూథరన్ హైస్కూలు హెలిప్యాడ్‌ను జిల్లాజాయింటు కలెక్టరు ఎస్. రామ్‌సుందర్‌రెడ్డి కలసి గ్రంధి.శ్రీనివాస్ పరిశీలించారు. సభాస్థలి సంబంధించిన మ్యాప్‌లను పరిశీలించి అధికారులకు పలుసూచనలు ఆయనజారీ చేశారు. ఈ సందర్భంగా గ్రంధి శ్రీనివాస్‌మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రిపర్యటన ఏర్పాట్లను యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలన్నారు. సభావేదిక, హెలి ప్యాడ్ స్థలాల్లోనేల చదును చేసి ఏర్పాట్లు వేగవంతం చేయాలన్నారు. హెలిప్యాడ్ గ్రౌండింగు, సభాస్థలి ఏర్పాట్లు,వాహనాలుపార్కింగు, బారి కేట్లు,తదితర ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చెయ్యాలన్నారు. హెలిప్యాడ్ నుండి సభాస్థలి వరకు సుందరీకరణ చెయ్యాలని, ఎక్కడ ఎటువంటి లోటుపాట్లు లేకుండా రాష్ట్ర ముఖ్య మంత్రి వైయస్‌జగన్‌మోహన్‌రెడ్డి కార్యక్రమం విజయవంతంచెయ్యాలనిప్రభుత్వ విఫ్,శాసన సభ్యుల గ్రంధి.శ్రీనివాస్‌కోరారు. ఈ కార్యక్ర మంలో జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి, ఆర్డీవో కె.శ్రీనివాసులు రాజు,సంభందిత శాఖలు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ప్రాంతాల్లో ఎంఎస్ఎంఇ యూనిట్లు

### కౌలు రైతులకు,జగనన్న పాలవెల్లువ యూనిట్లకు రుణాలు ఇవ్వాలి ... జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్





**ఏలూరు,మేజర్‌న్యూస్:** సొంతభూమిలేని వ్యవసాయ కౌలురైతులకు (సిసిఆర్‌సి కార్డుదారులకు) మేలు చేకూర్చేందుకు విరివిగాపంటరుణాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ బ్యాంకర్లను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో లీడ్‌బ్యాంకు ఆధ్వర్యంలో బ్యాంకు అధికారులతో జిల్లా సంప్రదింపులు, జిల్లాస్థాయి సమీక్షా కమిటీ 2023-24 ఆర్థిక సంవత్సరం 3వ త్రైమాసిక సమావేశం జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ జిల్లాలో ఇంతవరకు సిసిఆర్‌సి కార్డులు కలిగిన 32 వేల 948 మంది కౌలు రైతులకు రూ. 127 కోట్లు అందించడం జరిగిందన్నారు.

అయితే ప్రస్తుతం ఎంతో క్లిష్టపరిస్థితుల్లో ఉన్న రైతులకు బ్యాంకర్లు అండగా నిలవాలన్నారు. సిసిఆర్‌సికార్డు కలిగిన రైతులకు రుణపరపతి కల్పించడంలో మరింత పురోగతి సాధించాలని కలెక్టర్ బ్యాంకర్లను ఆదేశించారు. జిల్లాలో అర్బన్ ప్రాంతం తో పాటు గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల (యం యస్ యం ఇ)యూనిట్లు నెలకొల్పేందుకుబ్యాంకర్లుఅత్యంత ప్రాధాన్యత నివ్వాలన్నారు. ఎంఎస్ఎంఇ కింద పాతయూనిట్ల విస్తరణకు రుణమంజూరు చేయడమే కాకుండా కొత్త యూనిట్లు ఏర్పాటుకు అత్యధిక ప్రోత్సాహం అందించాలని, ఆదిశగా చర్యలు ముమ్మరం చేయాలన్నారు.

తద్వారా జిల్లా అంతా సమాంతరంగా పారిశ్రామిక అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉంటుందన్నారు. వచ్చే సమావేశం నాటికి ఎంఎస్ఎంఇ కింద ఆయా బ్యాంకుల వారీ కొత్తయూనిట్లు ఎన్ని మంజూరుచేసింది వివరాలు అందించాలన్నారు. జిల్లాలోజగనన్న పాలవెల్లువ విస్తరణ లో బాగంగా టి.నర్సాపురం, జీలుగుమిల్లి, బుట్టాయి గూడెం, జంగారెడ్డిగూడెం మండలం తాడువాయిలో పాడిగేదెల యూనిట్ల మంజూరు కు రుణాలు మంజూరు చేయాలని ఆయన ఆదేశించారు. టి.నర్సాపురం మండలంలో యూనియన్‌బ్యాంక్‌ఆఫ్ ఇండియాజంగారెడ్డి గూడెం తాడువాయిలో స్టేట్‌బ్యాంక్‌ఆఫ్ ఇండియా జీలుగుమిల్లి, బుట్యాయిగూడెం మండలాల్లో బ్యాంక్ ఆఫ్ భరోడా జెపివి యూనిట్ల మంజూరుకు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఆదేశించారు.

ఇందుకు అవసర మైన సహకారాన్ని ఐటిడిఏ పివోద్వారా అందించడం జరుగుతుందన్నారు. జగనన్న పాలవెల్లువకు పాలుపోసే రైతులకు ప్రతి 10రోజులకు సొమ్ము చెల్లింపులు జరుగుతున్న దృష్ట్యా రుణం తిరిగి చెల్లింపులో ఎటువంటి ఇబ్బంది ఉండబోదని ఆయన స్పష్టం చేశారు. వికసిత్ భారత్ సంకల్పయాత్రలో భాగంగా రెండు ప్రత్యేక మొబైల్ వ్యాన్ల ద్వారా ఆర్థిక చేకూర్పు ,ఆర్థిక అక్షరాస్యతపై విస్తృతంగాఅవగాహనకలిగించే కార్యక్రమాలను చేపట్టాలని బ్యాంకర్లకు కలెక్టర్ సూచించారు.

ఈ సందర్భంగా జగనన్నతోడు, స్వయం సహాయ సంఘాలకు బ్యాంకు లింకేజి, పిఎం స్వానిధి, పిఎం ఇజిపి, తదితర కార్యక్రమాల ప్రగతిని సమీక్షించారు. డిసిసి కన్వీనర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ హెడ్ ఎం. గోపాలకృష్ణమూర్తి మాట్లాడుతూ 2023-24 సంవత్సరానికి సంబంధించి సెప్టెంబరు వరకురూ. 3,769 కోట్లు స్వల్పకాలిక వ్యవసాయరుణాలు అందించడం జరిగిందన్నారు. సిడిరేషియో ఆర్బిఐ ప్రమాణాలమేరకు కనీసం 60 శాతం ఉండాల్సిఉండగా ఏలూరు జిల్లాలో ఇది 180 శాతంగా ఉందన్నారు. గ్రామీణ డ్వాక్రా మహిలా సంఘాలకు ఈఏడాది 26వేల247సంఘాలకు రూ. 1037 కోట్లు రుణాలుఅందించాలనే లక్ష్యానికి ఇంతవరకు 11,177 సంఘాలకు రూ. 990 కోట్లు అందించామన్నారు. పట్టణ డ్వాక్రా మహిళా సంఘాలకు రూ. 61 కోట్లు రుణాలను అందించాలనే లక్ష్యానికి నవంబరు వరకు 1235సంఘాలకురూ. 119 కోట్లు అందించామన్నారు. జిల్లాలో ఈఏడాది సెప్టెంబరు వరకు రూ. 26కోట్ల విద్యా రుణాలు,రూ. 40కోట్లుహౌసింగ్ రుణాలు అందించామన్నారు. ఆర్బిఐకి చెందిన ఎల్ డిఓ పూర్ణిమ మాట్లాడుతూ ప్రతి బ్యాంకుశాఖ నిర్దేశిత లక్ష్యాలు చేరుకునే విదంగా అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలన్నారు.

ఈ సమావేశంలోలీడ్ బ్యాంక్ మేనేజరు డి.నీలాద్రిగత సమావేశంలో తీర్మానించినఅంశాలపై తీసుకున్న చర్యలను, ఆయా బ్యాంకుల వారీగా లక్ష్యాలు,సాధించిన పురోగతిని వివరించారు.

సమా వేశంలో నాబార్డ్ డిడిఎం అనీల్ కాంత్, జిల్లా వ్యవసాయశాఖ అధికారి వై.రామకృష్ణ,పశు సంవర్ధకశాఖ జెడి డా.జి. నెహ్రూబాబు, జిల్లా పరిశ్రమల కేంద్రం జిఎం ఆదిశేషు,మెప్మా డిపి ఇమ్మానియేల్, డిసిసిబి సిఇఓ శ్రీదేవి, వివిధ శాఖల అధికారులు, పలు బ్యాంకుల జిల్లా కో-ఆర్డినేటర్లు, మేనేజర్లు పాల్గొన్నారు.

## నేటి నుండి ఇంధన పొదుపు వారోత్సవాలు

**ఏలూరు, మేజర్ న్యూస్ :** ఈనెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు జిల్లాలో జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆంధ్ర ప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ పర్యవేక్షక ఇంజనీర్ సాల్మన్‌రాజుఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భాన్ని పురస్కరిం చుకొని, విద్యుత్ పొదుపు అవగాహన ర్యాలీలు జిల్లా ప్రధాన కేంద్రము మరియు డివిజన్ కేంద్రములలో ఈనెల14వతేదీన నిర్వహిస్తా మన్నారు. జిల్లా వ్యాప్తముగా విద్యుత్ పొదుపుపై పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ చిత్రలేఖన పోటీలు నిర్వహించడంజరుగుతుం దని, అంతే కాకుండా స్వయం సహాయక మహిళబృందాలతోముగ్గులపోటీలు నిర్వహించి, వారికి ఇంధన సంరక్షణ పద్ధతులు స్టార్ రేటెడ్ గృహోప కరణాల ప్రయోజనాలపై అవగాహన కల్పించుట జరుగుతుందన్నారు. "విద్యుత్ పొదుపు ఆవశ్యకత మరియు నూతన సాంకేతికవిజ్ఞానము" అనేఅంశముపై నిష్ణాతులచే ఇంజనీరింగ్ కాలేజీల్లో వర్క్ షాపులు నిర్వహిస్తా మన్నారు.

విద్యుత్ పొదుపు ఆవశ్యకతగురించి వినియోగదారులతో అన్ని విద్యుత్‌కార్యాలయముల యందు అవగాహన సదస్సులు నిర్వహి స్తామని,విద్యుత్‌పొదుపుపై అవగాహన కొరకు గ్రామీణ ప్రాంతములలో జానపద కళాకారులు, జన విజ్ఞాన వేదిక కార్యకర్తలతో ప్రదర్శనలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. విద్యుత్‌పొదుపుఆవశ్యక తపై పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకునిర్వహించిన పోటీలలో విజేతలకు ఈ నెల 20వ తేదీన బహుమతుల ప్రదానం చేయబడుతుందని సాల్మన్ రాజు తెలియజేసారు.

## 15,16 తేదీలలో సెయింట్ థెరిస్సా మహిళా కళాశాల ప్లాటినం జూబ్లీ ఉత్సవాలు

### రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత, చంద్రయాన్ – 3 ఏపీ డి.కల్పన రాక

**ఏలూరు, సూర్యబ్యూరో :** ఏలూరులోని సెయింట్ థెరిసా మహిళా కళాశాలప్లాటినంఉత్సవాలుఈనెల15,16 తేదీలలో, శుక్ర,శనివారాలలో జరుగుతాయని కళాశాల కరస్పాండెంట్ రెవ.మదర్ ఎర్నిస్టిన్ ఫెర్నాన్డేసజ్, ప్రిన్సిపాల్ సిస్టర్, డాక్టర్. పిమెర్సి తెలిపారు. బుధవారం స్థానిక గవరవరంలోని కళాశాలలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కళాశాలస్థాపించి70వసంతాలు గడిచిన సందర్భంగా ప్లాటినం ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు. మహిళలకు విద్యా అవకాశాలు తక్కువగా ఉన్న రోజుల్లో 1953 వ సంవత్సరంలో ప్రముఖస్వాతంత్ర్య సమరయోధులు చింతలపాటి మూర్తి రాజు, వారి కుటుంబ సభ్యులు తొలుత హై స్కూల్ ఏర్పాటు చేశారని, ఆ తర్వాత ప్రజల కోరిక మేరకు మహిళా కళాశాలగా మార్పు చేశారని వివరించారు. ఈనెల 15న శుక్రవారం సాయంత్రం 3:30 గంటలకు జరిగే ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోంశాఖమంత్రి డాక్టర్‌తానేటివనితహాజరవుతున్నారని వివరించారు. 16 తేదీ శనివారం ఉదయం 11 గంటలకు జరిగే కార్యక్రమంలో బిషప్ లు డాక్టర్ పొలిమేర జయరావు, మోస్ట్ రెవ. బోనివెంటో సెసారే హాజరవుతున్నారని తెలిపారు. ప్లాటినం జూబ్లీ ఉత్సవాల ముగింపు శనివారం సాయంత్రం4గంటలకు జరిగే కార్యక్రమానికి చంద్రయాన్-3అసోసియేట్ ప్రాజెక్టు డైరెక్టర్ (ఇస్రో)కల్పనా కాళహస్తి, ఎంపీ కోటగిరి



శ్రీధర్, ఎమ్మెల్యే ఆళ్ల నాని, జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ తదితర అనేకమంది ప్రముఖులు హాజరవుతున్నారని ప్రిన్సిపల్ మెర్సీ తెలిపారు. తమ కళాశాలలో చదివిన విద్యార్థులు దేశ విదేశాలలో ఉన్నత స్థానాల్లో ఉన్నారని, అటానమస్ తో పాటు నాక్ గుర్తింపు పొందామని, మహిళా విద్యాసంస్థలలో దేశంలోని మంచి గుర్తింపు పొందామని పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సిస్టర్ ఇన్యాసమ్మ, పిఆర్ఓలుడాక్టర్‌సిహెచ్‌విమహాలక్ష్మి,దుర్గావైష్ణవితదితరులు పాల్గొన్నారు.

## లేబర్ సెస్ చెల్లింపుపై సమావేశం

**భీమవరం,మేజర్ న్యూస్:** పశ్చిమ గోదావరి జిల్లా రెవెన్యూ అధికారి బి. శివన్నారాయణ రెడ్డి అధ్వర్యంలో కార్మిక శాఖ కు సంబంధించిన లేబర్ సెస్ గురించి డిస్ట్రిక్ట్ కో ఆర్డినేషన్ కమిటీ మీటింగ్ బుధవారం కలెక్టరేట్ లో రెవెన్యూ అధికారి కార్యాలయం లో జరిగింది. ఈ సమావేశమునకు ప్రభుత్వ నిర్మాణ పనులు అమలు చేసే ప్రభుత్వ శాఖల అధికారులు, బిల్డింగ్ ప్లానులు అప్రూవల్ చేసే సంస్థలు, మునిసిపల్ కార్పోరేషన్-పాలకొల్లు, నరసాపురం, తణుకు, తాడేపల్లిగూడెం, భీమవరం, ఆకివీడు నగర పంచాయతీ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ, టౌన్ ప్లానింగ్, డిఆర్‌డిఏ , పంచాయత్ రాజ్, ఇరిగేషన్, గనుల శాఖ, రహదారులు, భవనముల, గ్రామీణ నీటి పారుదల శాఖ, వ్యవసాయ మార్కెటింగ్, విద్యుత్ శాఖ, అధికారులు హాజరయ్యారు. ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి అన్ని ప్రభుత్వ కార్యాలయమునందు ఏ ఏ నిర్మాణ పనులు జరుగుతున్నవో ఆ నిర్మాణ పనులకు చెందిన కాంట్రాక్టర్ కు చెల్లించే సొమ్ములో 1శాతం లేబర్ సెస్ ను భవన, ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డ్ వారికి చెల్లించాలని ఆదేశించా రు. అదే విధంగా పైన పేర్కొనిన ప్రభుత్వ శాఖలలో 2014 నుండి నేటి వరకు జరిగిన నిర్మాణాలకు సంభంధించిన ప్లాన్ అప్రూవల్స్ వాటి వివరాలు 15 రోజులలోగా ఉప



కార్మిక కమీషనరు, ఏలూరు వారికి ఇవ్వాలని ఆదేశించారు. అదే విధంగా కార్మిక శాఖను నిత్యం అన్ని శాఖలతో సమన్వయ పరచుకొని సంబంధిత సమాచారమును ఎప్పటి కప్పుడు తెప్పించుకొని డేటా బేస్ ఏర్పాటు చేసుకోవలసిందిగా సూచించారు. ఈ సమావేశమునకు ఉపకార్మిక కమీషనరు పి. శ్రీనివాస్, సహాయ కార్మిక కమీషనర్, నరసాపురం పశ్చిమ గోదావరి జిల్లా ఇన్ చార్జి డాక్టర్. ఎ లక్ష్మి, సహాయ కార్మిక కమీషనరు, ఎస్.ఎస్.పి.వో.టి.వి.వి. ఆదినారాయణ మూర్తి, కార్మిక శాఖ సహాయ కార్మిక అధికారులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల సమ్మెకు మద్దతు

**ఏలూరు, మేజర్‌న్యూస్ :** న్యాయమైన సమస్యలు, డిమాండ్లను పరిష్కరించాలని సమ్మెబాట పట్టిన అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లను ఉద్యోగాల నుంచి తొలగిస్తామని బెదిరిస్తున్న ముఖ్యమంత్రి జగన్ తో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలను నాలుగు నెలల్లో అంగన్వాడీలే ఇంటికి పంపిస్తారని జనసేన పార్టీ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అధికార ప్రతినిధి, ఏలూరునియోజకవర్గఇన్చార్జిరెడ్డి అప్పలనాయుడు హెచ్చరించారు. ఏలూరు జిల్లా కలెక్టర్ వద్ద అంగన్వాడీల ఆందోళన శిబిరాన్ని రెడ్డి అప్పలనాయుడు, టిడిపి ఇన్చార్జి బడేటి చంటి సందర్శించి ఉద్యమానికి సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగారెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు తీవ్ర నష్టం కలిగిస్తూ క్రిమినల్ జగన్ పరిపాలిస్తున్నాడని ఆరోపించారు. బాలలను సొంత బిడ్డల్లా చూస్తూ సమయానికి ఆహారం అందిస్తూ ఆటపాటలు నేర్పుతూ ఎల్కేజీ విద్యకు అంగన్వాడీలు పునాదులు వేస్తున్నారన్నారు. న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని జగన్ సర్కార్ కు అనేకసార్లు విన్నపాలు చేసిన ప్రయోజనం లేకపోవడంతో ఆందోళన బాట పట్టిన అంగన్వాడీలకు పూర్తి అండగా ఉంటామని స్పష్టం చేశారు. సమస్యలు పరిష్కరించాలని ఉద్యమ బాట పట్టిన అంగన్వాడీలను అధికారులు బెదిరిస్తూ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లతో అంగన్ వాడి సెంటర్లను తెరిపించాలనే కుట్రను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికులకు మద్దతుఇసుక సరఫరాపై ఆంక్షలు ఎత్తివేయాలని, ఇసుకను ఉచితంగా సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ




కలెక్టరేట్ వద్ద భవన నిర్మాణ కార్మికుల చేపట్టిన ధర్నా శిబిరాన్ని రెడ్డి అప్పలనాయుడు సందర్శించి మద్దతు తెలిపారు. భవన కార్మిక సంక్షేమ బోర్డును జగన్ సర్కార్ నిర్వీర్యం చేసిందన్నారు. భవన నిర్మాణ కార్మికుడు ప్రమాదానికి గురైతే గత ప్రభుత్వంలో నష్ట పరిహారం ఇచ్చే వారిని, వివాహాలకు, డెలివరీలకు ఆర్థిక సహాయం చేసే వారిని, వాటినన్నిటిని జగన్ సర్కారు రద్దు చేసిందన్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్ సర్కార్ కు తగిన గుణపాఠం చెప్పేందుకు అన్ని వర్గాల ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షులు నగిరెడ్డి కాశీ నరేష్, జిల్లా ఉపాధ్యక్షులు ఇల్లా శ్రీనివాస్, జిల్లా సంయుక్త కార్యదర్శి ఒబ్బిలిశెట్టి శ్రావణ్ కుమార్ గుప్తా, నగర ప్రధాన కార్యదర్శులు సరిది రాజేష్, కావూరి వాణి, సిపిఎం కిషోర్ తోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విస్తృతంగా భవిష్యత్తుకు గ్యారెంటీ

### 20న ఏలూరు నుండి లోకేష్ ముగింపు సభకు రావాలి

**ఏలూరు, మేజర్‌న్యూస్:** స్థానిక పవర్ పేట బడేటి క్యాంపు కార్యాలయం నందు ఏలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులతోవిస్తృతస్థాయి సమావేశంబుధ వారం జరిగింది. నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బడేటి రాధాకృష్ణయ్య(చంటి)సమావేశంలో"భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమం నియోజకవర్గంలో ఇంకావిస్తృతస్థాయిలోచేయాలని సూచించారు. అనంతరం ఈనెల 20వ తేదీన నారా లోకేష్ బాబు యువగళం పాద యాత్ర విజయనగరం జిల్లా,పోలిపల్లే గ్రామం నందు ముగియనున్న కార్యక్రమానికి ఏలూరు నియోజకవర్గం నుండి భారీగా నాయకులు, కార్యకర్తలు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి సంబంధించి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలియజేశారు.



## వృద్ధుల సమస్యలు తెలుసుకున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్,జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తంకుమార్ ఆధ్వర్యంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్ స్థానిక పత్తేబాద లోని పట్టణ నిరాశ్రయుల వసతి గృహాన్నిసందర్శించిఆశ్రయంపొందుతున్నవృద్ధులతో మాట్లాడారు. ఇక్కడ సౌకర్యాల పైన,ఆహారపదార్థాలనాణ్యతపైన వైద్యసదుపాయాలపైన విచారించారు. అలాగే వృద్ధులకు సీనియర్ సిటిజన్ యాక్ట్ పైన అవగాహన కల్పించారు. ప్రభుత్వ అందిస్తున్న పథకాల పొందటంలో ఏవైనా న్యాయ సహాయం కావలసిన జిల్లా సేవాధికార సంస్థ అందిస్తుందని తెలియజేశారు హోమ్ నిర్వాహకులతో మాట్లాడుతూ పారిశుద్ధ్యం పైన శ్రద్ధ వహించాలని వారికి సూచించారు.

## లే ఔట్లు, భవన నిర్మాణాల ప్లాన్‌లకు లైసెన్సులు

**భీమవరం,మేజర్‌న్యూస్:** లేఅవుట్లు,భవననిర్మాణప్లానులు తయారు చేయుటకు కొత్త లైసెన్సులు జారీ, పాత లైసెన్సులు రెన్యూవల్ కు దరఖాస్తులు కోరుచున్నట్లు జిల్లాపంచాయతీ అధికారి జీవీకె మల్లికార్జున రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

జిల్లాలోని 20 మండలాల పరిధిలోగల గ్రామపంచాయతీల్లో లేఅవుట్లు, భవన నిర్మాణ ప్లాన్లు తయారు చేయడం, పర్యవేక్షించడం నిమిత్తం 2024 సంవత్సరంనకు అర్హత కలిగిన ఆర్కిటెక్ట్ ఇంజనీర్లు, సర్వేయర్-1, సర్వేయర్-2లకు కొత్త లైసెన్సులు జారీ, పాత లైసెన్స్ లు రెన్యువల్ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. భీమవరం కలెక్టరేట్ మొదటి అంతస్తులోని జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయంలో దరఖాస్తు ఫారంను ఉచితంగా పొందవచ్చునని, పూరించిన దరఖాస్తులను గురువారం నుండి డిసెంబర్ 27వ తేదీ వరకు ఉదయం10.30గం.లనుండి సాయంత్రం 5.00 గం.ల వరకు కార్యాలయం పని దినములలో మాత్రమే అందజేయాలని కోరారు. దరఖాస్తుకు డిసెంబర్ 27 చివరి తేదీగా ప్రకటించడం జరిగిందని డిపిఓ ఆ ప్రకటనలో తెలిపారు.



సూర్య

పశ్చిమ గోదావరి

గురువారం,

14 డిశంబర్ 2023



# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు




– ఎమ్మెల్యే తెల్లం బాలరాజు వెల్లడి

**కొయ్యలగూడెం,మేజర్ న్యూస్ :** కొయ్యలగూడెం మండలం,పరింపూడి సచివాలయం.4. లో బుధవారం , "ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే ",పల్లెకు పోదాం కార్యక్రమంలో ముఖ్య అతిధిగా,పోలవరం శాసన సభ్యులు తెల్లం బాలరాజు పాల్గొన్నారు.ముఖ్య మంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ కు ఏంచేసారో, ఏమేమి పథకాలు ప్రవేశపెట్టారో,ఎంత అభివృద్ధి చేసారో ప్రజలకు వివరించారు,గత తెలుగుదేశం పరిపాలనకు,ప్రస్తుతం మన వైస్సార్సీపీ పరిపాలనకి తేడా ప్రజలే గమనించాలని కోరారు,కుల మత బేధాలు చూడకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందించారన్నారు, అనంతరం సచివాలయం పరిధిలో చేకూరిన,లబ్ధి పథకాల,డిస్ప్లే ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే ,ఈ కార్యక్రమం, ఎంపీపీ,జడ్పీటీసీ,మండల కన్వీనర్,వైస్ ఎంపీపీలు,సొసైటీ అధ్యక్షులు,స్థానిక సర్పంచ్,ఎంపీటీసీ,స్థానిక నాయకులు,సర్పంచ్ లు,ఎంపీటీసీలు,వార్డ్ మెంబర్లు,సచివాలయం కన్వీనర్లు,గృహ సారదులు,సచివాలయం సిబ్బంది,వాలంటీర్లు, నాయకులు,కార్యకర్తలు ,ప్రజా ప్రతినిధులు,పాల్గొన్నారు.

# నిత్య అన్నదాన పథకానికి లక్ష విరాళం



**ద్వారకాతిరుమల, మేజర్‌న్యూస్:** శ్రీ ఓకుళ మాత నిత్యాన్నదాన పథకానికి మార్టేరు గ్రామానికి చెందిన గుడిమెట్ల వీర్రెడ్డి 1 లక్ష 116 రూపాయలు విరాళాన్ని ఆలయ ఆఫీసు వద్ద సిబ్బందికి అందజేశారు.కుటుంబ సమేతంగా విచ్చేసిన వారికి ఆలయ ఏఈఓ మెట్టపల్లి దుర్గారావు స్వామి వారి ప్రసాదాలను బాండ్ పత్రాలను అందజేసి స్వామివారి ప్రత్యేక దర్శన భాగ్యాన్ని ఏర్పాటు చేసి వారికి అభినందనలు తెలిపారు.

# నాలుగేళ్లలో జగన్ రెడ్డి దళితులకు ఏం చేశారో చెప్పాలి

## టిడిపి ఇన్చార్జి ముద్దరబోయిన



**ఆగిరిపల్లి మేజర్ న్యూస్:** నాలుగేళ్లలో సిఎం జగన్ రెడ్డి దళితులకు ఏం చేశారో చెప్పాలని నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్,మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. ఆగిరిపల్లి మండల పరిధి వట్టిగుడిపాడు గ్రామంలో బుధవారం బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ రెడ్డి తన ప్రభుత్వ ప్రచార ఆర్భాటాలకు ఖర్చుపెట్టిన నిధులను కూడా, దళితల కోసం ఖర్చు పెట్టలేదన్నారు. నాలుగున్నర ఏళ్ల వైసిపి పాలనలో కనీసం ఒక్కరికైనా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రాష్ట్రంలోకానీ, నూజివీడు నియోజకవర్గంలో కానీ ఎంత మంది ఎస్సీలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించారో చెప్పగలరా అని ప్రశ్నించారు. టిడిపి హయంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా భూమిలేని పేదలకు 135 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి,3 వేల ఎకరాలను కొని, ఎస్సీలకు అందించామని,ఇవేకాక ఎస్సీ రైతులకు ట్రాక్టర్లు, నిరుద్యోగ యువతకు పవర్ ఆటోలు,జెసిబి లు కొనిచ్చామన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ ఉంటే ఇన్నోవా కార్లను సైతం ఇచ్చామని, కులాంతర వివాహాలు చేసుకున్న 1888 మందికి 75 వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం చేశామన్నారు. ప్రస్తుత ప్రభుత్వం దళితులకు ఏం చేసిందో శ్వేత పత్రం విడుదల చేసే దమ్ము,ఈ ప్రభుత్వానికి ఉందా? ఏం చేశారో చెప్పగలిగే ధైర్యం స్థానిక ప్రజాప్రతినిధి ఉందా?అంటూ ఆయన ప్రశ్నించారు. ఇవేకాక ఎన్టీఆర్ విదేశీ విద్య అంబేద్కర్ ఓవర్సీస్ బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ లో విద్య అవకాశాలను తెలుగుదేశం పార్టీ హయంలో ఏర్పాటు చేయగా,దళిత విద్యార్థుల భవిష్యత్తుకు,ఈ ప్రభుత్వం గండి కొట్టిందన్నారు. ప్రతి సంవత్సరం డీఎస్సీ తీస్తానని హామీ ఇచ్చిన జగన్, డీఎస్సీ మాటే ఎత్తలేదని,జాబ్ క్యాలెండర్ ను ఇవ్వలేదని ఫలితంగా ఉన్నత విద్య చదువుకున్న దళిత బిడ్డలు ప్రభుత్వ ఉన్నత ఉద్యోగాలు రాక, చివరికి రోజువారి కూలీలుగా మారారన్నారు. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు 2020లో స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయాలని ఉత్తర్వులు జారీ చేసిందని,దీని ప్రకారం మీటర్ల కొనుగోలు అనుబంధ పరికరాల సరఫరాకు 6480 కోట్లతో టెండర్ల ప్రకటనపై విమర్శలు రావడంతో దాన్ని రద్దు చేశారని,అనంతరం 900 కోట్లు తగ్గించి తిరిగి టెండర్లు పిలిచారని, ప్రస్తుతం ప్రతిదానిలోనూ ఒక కుంభకోణం ఉందన్నారు. ఇక ఆవు చేలో మేస్తే దూడ గట్టును మేస్తుందా అన్న చందంగా, నూజివీడు నియోజకవర్గం లో ఎక్కడ చూసినా ఇసుక మాఫియా,క్వారీ మాఫియా రాజ్యమేలు తోందన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో ఉచితంగా ఇసుక నివేశన స్థలాలకు మేరువాకు మట్టి సరఫరా చేస్తే, అందులో కుంభకోణం ఉందంటున్న నాయకులు ఇక్కడ మాత్రం అమ్ముకుంటూ దోచుకుంటు న్నారన్నారు. వైసిపి నాయకులు చేస్తున్న అక్రమాలపై కేసులు పెట్టాల్సి వస్తే,జైలు సరిపోవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామపట్టి అధ్యక్షులు పిన్ని బోయిన చింతారావు , గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మండల మాజీ తెలుగు రైతు అధ్యక్షులు చింతపట్ల చక్రధర్ , పరిమి, ఎలికే గంగరాజు , గరికముక్కు దావీదు మసిముకు గంగరాజు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం



**ఎలమంచిలి, పాలకొల్లు మేజర్ న్యూస్:** మండలంలో అబ్బిరాజుపాలెం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం బుధవారం జరిగింది, పాలకొల్లు వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు పాల్గొని ఇంటింటికి వెళ్లి ప్రజలను కలుసుకున్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ఒక్కరికి ఏ సమస్య ఉన్న వెంటనే పరిష్కరిస్తానని ఆ దిశగా కృషి చేస్తానని అన్నారు, రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బడుగు బలహీన వర్గాలకు అగ్రవర్ణ పేదలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు కోసం అహర్నిశలు శ్రమిస్తారని అన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ డిసిఎంఎస్ చైర్మన్ యడ్ల తాతాజీ యలమంచిలి మండలం ఎంపీపీ రావూరి వెంకటరమణ బుజ్జి , ఛాంబర్ అధ్యక్షులు వల్లభ నరసింహారావు జెసిఎస్ కన్వీనర్ ఓదూరి భాస్కర రావు , గ్రామ సర్పంచ్ కమిశెట్టి సాయిబాబు బోనం బుల్లి వెంకన్న,యలమంచిలి మండలం గ్రామ సర్పచులు, మహిళా నాయకు రాలు కర్రా జయ సరిత మొదలగు ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు పాల్గొన్నారు.

# నేడు రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ రాక



**నరసాపురం,మేజర్ న్యూస్:** రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ నేడు నర్సాపురం రానున్నారు. ఉదయం 9 గంటలకు రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ ముదునూరి ప్రసాదరాజు క్యాంపు కార్యాల యంకు చేరుకుంటారు. అనంతరం మొగల్తూరు మండలం రామన్న పాలెం బయలుదేరి వెళ్తారు. రామన్నపాలెం గ్రామంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమాలలో రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గంట పద్మశ్రీతో కలిసి పాల్గొంటారు. అనంతరం రామన్నపాలెం1. సచివాలయం వద్ద జరిగే పబ్లిక్ మీటింగులో పాల్గొంటారు.రామన్నపాలెం ఆర్అండ్‌బి రహదారి నుండి లక్కుపేట వరకు ఆర్అండ్‌బి రోడ్డు, రామన్నపాలెం గ్రామంలో నరసాపురం ఐస్ ఫ్యాక్టరీ నుండి (వయా పితాని వారి మెరక) సీతారాంపురం ఆర్ అండ్ బి రోడ్డు వరకు నిర్మించిన రోడ్డు, వంతెన, రామన్నపాలెం–2 రైతు భరోసా కేంద్రం, వైయస్సార్ హెల్త్ క్లీన్, పులపర్తి వారి తోట నుండి పసలదీవి ఆర్ అండ్ బి రోడ్డు, తదితర అభివృద్ధి పనులు ప్రారంభోత్సవములో మంత్రి పాల్గొంటారు.

# ఆట స్థలాలను పరిశీలించిన ఎంపీడిఓ



**నర్సాపురం రూరల్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన ఆడుదాం ఆంధ్ర విజయవంతనికి అధికారులు సమాయత్తమవుతున్నారు. మండలంలోని తూర్పు తాళ్ళు, ఎల్ బి చర్ల, సీతారాంపురం, వైయన్ కళాశాల, స్వర్ణాంధ్ర కళాశాలల్లో యువతకు ఆటలు పోటీలు నిర్వహించనున్నారు. క్రికెట్, వాలీబాల్, బ్యాట్మెంటన్, కోకో, కబడ్డీ పోటీలను సచివాలయాల పరిధిలో నిర్వహించి, అనంతరం మండల జిల్లా స్థాయిలలో ఈ పోటీలు జరగనున్నాయి. ఈనెల 15 నుండి సచివాలయాల పరిధిలో పోటీలు నిర్వహిస్తామని ఎంపీడీవో వి కె వీరభద్ర రావు తెలిపారు. బుధవారం ఆయన ఎల్ బి చర్ల, సీతారాంపురం, తూర్పు తాళ్ళు లో గల ఆట స్థలాలను పరిశీలించారు. ఇటీవల ఈ ప్రాంతం తుఫాను తాకిడికి గురి కావడంతో ఆట స్థలాలు అణువుగా ఉన్నాయా లేదా అనే విషయాలను పంచాయతీల విస్తరణ అధికారి ఆంజనేయ శర్మతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 21 నుండి వచ్చే నెల నాలుగు వరకు మండల స్థాయిలోనూ, వచ్చేనెల ఐదు నుండి 10వ తేదీ వరకు నియోజకవర్గ స్థాయిలోనూ, జనవరి 11 నుండి 21వ తేదీ వరకు జిల్లా స్థాయిలో, అనంతరం రాష్ట్రస్థాయిలో పోటీలు జరుగుతాయి అన్నారు. యువత అంతా పోటీలలో పాల్గొని ప్రతిభను కనబరచాలని ఎంపీడీవో వీరభద్రరావు కోరారు. ఆయనవెంట సీనియర్ అసిస్టెంట్సురేష్ కుమార్, పిఈటి తదితరులు ఉన్నారు.

# లంకలకోడేరులో జగనన్న ఎందుకు కావాలి



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** మండలం లంకల కోడేరు గ్రామంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనన్న ఎందుకు కావాలని కార్యక్రమంలో జరిగింది, ఈ కార్యక్రమంలో పాలకొల్లు నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు పాల్గొన్నారు, ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రజలకు అందించారని 2024 ఎన్నికల్లో అవి చూసి ప్రజలు తిరిగి పట్టం కడతారని అన్నారు, ముఖ్యంగా విద్య, వైద్యం వంటి అంశాలపై శ్రద్ధ పెట్టి వేలకోట్లు వైసిపి ప్రభుత్వం ఖర్చు చేస్తుందని అన్నారు, మాజీ డీసీఎంస్ చైర్మన్ యడ్ల తాతాజీ , మండలం కన్వీనర్ విపర్తి ప్రభాకర్, ఛాంబర్ అధ్యక్షులు గుమ్మపు పెద్ది రాజు గ్రామ అధ్యక్షులు కర్ణి జోగాయ్య, వైస్ ప్రెసిడెంట్ కూన పు రాజు సత్యనారాయణ రాజు, వైస్ ఎంపీపీ మానభతుల నాగేశ్వ రావు , మండల ఎస్సీ అధ్యక్షులు ఏనుగుపల్లి చంద్ర శేఖర్ , సోషల్ మీడియా కన్వీనర్ మడికి విక్రమ్ , మండల కోప్సన్ మెంబెర్ తండా వికాసరాజు , గవర కోర్పొరేషన్ డైరెక్టర్ బోడేటి సూర్య నారాయణ , గ్రామ వైస్ పార్టీ ప్రెసిడెంట్ ఆర్యాపల్లి సింహాద్రి , మడికి వెంకట్రావు మొదలుగు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులు పోటీలో ప్రావీణ్యతను సంపాదించుకోవాలి.. సిఐ ఆకుల రఘు




**కైకలూరు,మేజర్‌న్యూస్:** అమరవీరులసంస్మరణదినోత్సవాన్ని పురస్కరిం చుకొని కైకలూరు టౌన్‌లో విద్యార్థినీ విద్యార్థులకు నిర్వహించిన వ్యాక్రత పోటీలు, ఉపన్యాసాల పోటీలలో ప్రథమ ద్వితీయ మరియు తృతీయ స్థానాలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ఈరోజు కైకలూరు టౌన్ ఇన్స్పెక్టర్ ఆకులు రఘు బహుమతి ప్రధానం చేసినారు..పోటీలో ప్రథమ స్థానం బి. తీపిక పదో తరగతి రవీంద్ర భారతి స్కూల్..ద్వితీయ స్థానం బిగౌతమ్ పదవ తరగతి గవర్నమెంట్ హై స్కూల్..తృతీయ స్థానం ఏఅంకిత ఇంటర్మీడియట్ విజ్ఞానం జూనియర్ కాలేజ్.. ఉపన్యాస పోటీలలో ప్రథమ స్థానం. పి మనీషా రేఖ భాష్యం హైస్కూల్ . ద్వితీయ బహుమతి ఆర్ లలిత గవర్నమెంట్ హైస్కూల్ ఆటపాక తృతీయ స్థానం బిగౌతమ్‌గవర్నమెంట్‌హైస్కూల్ ఆటపాకవిద్యార్థికి ,ప్రశంసా పత్రం బహుమతిని అందజేసినారు. ఈ కార్యక్రమంలో ఈ సందర్భంగా ఆకులరఘు మాట్లాడుతూ, విద్యార్థి దశ నుంచే విద్యార్థిని, విద్యార్థులకు పోటీ పరీక్షలలో మరియు జాతీయ అంతర్జాతీయ విశేషాలలో అనుభవం రావడానికి ఇటువంటి వ్రాత పరీక్షలు మరియు ఉపన్యాస కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, విద్యార్థులు ఇటువంటి కార్యక్రమాలలో పాల్గొని వారి యొక్క విద్యను పెంపొందించుకోవాలని, అప్పుడే బహుమతులు వచ్చిన విద్యార్థిని, విద్యార్థులను చూసి ప్రతి ఒక్కరు ఈ పోటీలలో పాల్గొని ముందుకు రావాలని, ఈ పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరూ కూడా గెలుపొందినట్లే అని, ఓటమి గెలుపుకు ముందడుగు అని ఎవరు గెలవలేదని సంకోసించవద్దని,తదుపరి పోటీలలోప్రావీణ్యతను సంపాదించుకోవడాని కి ఇది ప్రథమ మెట్టు అని గ్రహించాలని విద్యార్థిని విద్యార్థులకు హితవు పలికినారు.ఈ కార్యక్రమంలో మహిళా సమరక్షణ కార్యదర్శిని లు(మహిళా పోలీసులు) వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు అధ్యాపకు లు ప్రిన్సిపాల్ మరియు విద్యార్థిని విద్యార్థులు టౌన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కాన్సర్ వ్యాధితో బాధపడుతున్న చిన్నారి దివ్య ఆపరేషన్‌కి విరాళాలు



**ఆచంట,మేజర్‌న్యూస్ :** పెనుమంచిలి గ్రామ,నెహ్రూ నగర్,నివాసి అయిన శీలం శ్రీనుకి ఎనిమిది (8)సంవత్సరాలు వయస్సు గల కుమార్తె శీలం దివ్య గత కొంత కాలంగా లివర్‌కాన్సర్ వ్యాధితో బాధపడుతూ వైద్యం నిమ్మిత్తం హైదరాబాద్ బసవతారక హాస్పిటల్ నందు వైద్యం పొందుతుంది.ఆమెకి లివర్ కాన్సర్ ఆపరేషన్ చేయిస్తే జబ్బు నయం అయ్యే అవకాశం ఉంది అని అనడంతో ఆపరేషన్ కి ఖర్చు సుమారు 6 లక్షల రూపాయిలు అవసరం అని డాక్టర్స్ చెప్పడంతో ఆపాప యొక్క తల్లి తండ్రుల అర్థిక పరిస్థితి బాగోలేనందున డొనార్స్ నుంచి ఆర్థిక సహాయం ఆశించగా వారధి సోషల్ సర్వీస్ ఆర్గనైజషన్ తూర్పు విప్పర్రు ఆద్వర్యంలో పెనుగొండ లోని విశ్వతేజ డిగ్రీ మరియు ఇంటర్ కళాశాల విద్యార్థులచే డోనేషన్స్ కలెక్ట్ చేయడంతో : 1,01,000/– అక్షరాలా ఒక లక్షా ఒక వెయ్యి రూపాయిలు పేషేంట్ వైద్యం కోసం పోగుచేసి వైద్యం కోసం హైదరాబాద్ నందు వైద్యం అందుకొంటున్న చిన్నారి దివ్య తల్లి తండ్రులకి అందించాలని పేషేంట్ బంధువు అయిన ముల్లపర్రు నివాసి బొక్కా వెంకట రమణ గారికి కళాశాల యాజ మాన్యం చేతుల మీద ఇవ్వడం జరిగింది,ఈ కార్యక్రమంలో విశ్వతేజ డిగ్రీ కళాశాలల కరెస్పాండంట్ సెక్రటరీ, ఎం.నాగబాబు మరియు కళశాల డిగ్రీ ప్రిన్సిపాల్ పి.శ్రీనివాసరావు,ఇంటర్ ప్రిన్సిపల్ లక్ష్మణ్ , వారధి సంస్థ ఫౌండర్ అండ్ అధ్యక్షులు కామాక్షి రవి సిన్హా,అలాగే బొక్కా వెంకట రమణ,రాఘురిపవన్‌కుమార్,హేమశ్రీనివాస్,విద్యార్థి, విద్యార్థినీలు,పాల్గొన్నారు.

# అంగన్వాడీల సమస్యలపై ప్రభుత్వం మొండి వైఖరిని విడనాడాలి




**ముదినేపల్లి,మేజర్‌న్యూస్ :** అంగన్వాడీల సమస్యలపై ప్రభుత్వం మొండి వైఖరిని విడనాడాలని మండల వ్యవసాయకార్మిక సంఘ కార్యదర్శి చిన్నం మాధవరావు అన్నారు. ముదినేపల్లిలో రాష్ట్రవ్యాప్తంగా పలు సమస్యల పరిష్కారం కోరుతూ అంగన్వాడీలు చేస్తున్న సమ్మెకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట తప్పను మడం తిప్పనని సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అంగనవాడి వర్కర్లు , సహయకుల శ్రమశక్తిని దోసుకుంటున్నారని వారి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించకుండా మొండివైఖరి ప్రదర్శించడం శోచనీయమన్నారు. వారి వేతనాలు ప్రస్తుత పరిస్థితులలో పిల్లల భవిష్యత్తుకు , ఇంటి జీవనానికి కష్టతరంగా మారిందన్నారు. అంగన్వాడీల సమస్యలు పరిష్కరిం చేందుకు ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరారు.అనంతరం రెవెన్యూ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన శిబిరం నుండి ముదినేపల్లి వై జంక్షన్ వరకు ర్యాలీగా వెళ్లారు.ఈ కార్యక్రమంలో అంగనవాడి ప్రతినిధులు పెనుమాల మణి , సూరపనేని అరుణ , బండి పద్మ , జి రిబ్కా , జ్యోతి , హైమావతి , వరలక్ష్మి , సుప్రభాత , అంగనవాడి వర్కర్లు , సహాయకులు పాల్గొన్నారు.

# అప్పుల బాధ తాళలేక భార్య భర్త ఆత్మహత్య ... అనాధలైన ఇద్దరు పిల్లలు





**ముదినేపల్లి , మేజర్‌న్యూస్ :** అప్పుల భారంతో భార్యాభర్తలు ఇంట్లో ఎవరూ లేని సమయంలో చీరలతో ఇంటి పైకప్పుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ముదినేపల్లి మండలం పెదగొన్నూరు శివారు విశ్వనాద్రిపాలెం గ్రామానికి చెందిన పరసా మాతనాగబాబు(30) తెలంగాణ సూర్యాపేటకు చెందిన అనూష( 28)లకు 2017లో వివాహమైంది. వారికి ఇద్దరు సంతానం. ఈక్రమంలో నాగబాబు రొయ్యల చెరువు సాగు చేస్తున్నాడు. ఈ సాగులో రూ 10 లక్షలు పైబడి అప్పుల పాలైనాడు. దీంతో భార్య నగలు తాకట్టు పెట్టి కూడా అప్పు చేశాడు.

ఇందుకు ప్రతిరోజు మానసికంగా బాధ తట్టుకోలేక సూసైడ్ నోట్ రాసి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంటి పైకప్పుకు చీరలతో ఉరివేసుకుని మృతి చెందారు. మృతుని తల్లి పనికి వెళ్లి వచ్చిన తర్వాత ఇంట్లో చూడగా కొడుకు , కోడలు మృతి చెంది వేలాడడం కనిపించింది. స్థానికులను పిలిచి పోలీసు లకు ఫిర్యాదు చేశారు. కైకలూరు సీఐ కృష్ణకుమార్ , ముదినేపల్లి ఎస్సై దేశంశెట్టి వెంకట కుమార్ వెళ్లి వివరాలు సేకరించి మృత దేహాలను గుడివాడ ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇద్దరు చిన్నారుల రోదన స్థానికులను కంటతడి పెట్టించింది.

# రాయల్ క్లబ్ ఆద్వర్యంలో పర్సనాలిటీ డెవలప్మెంట్‌పై సదస్సు



**నరసాపురం,మేజర్ న్యూస్:** స్థానిక శ్రీ వై.యన్. కళాశాల కళాశాల అరవిందో ఆడిటోరియంలోవై.యన్ కళాశాల,రాయల్ క్లబ్, నర్సాపురం శాఖ ఆద్వరంలో సంయుక్తగా పర్సనాలిటీ డెవలప్మెంట్ అనే అంశం పై సదస్సు నిర్వహించారు. బుధవారం జరిగినఈ సదస్సుకు ముఖ్య అతిదిగా సుధమ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శాస్త్రవేత్త డాక్టర్ ఎస్. విజయ్ కుమార్ హాజరైప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు విజయం సదించాలంటే సెల్ఫ్ కాన్ఫిడెన్సు,టైం మనేజేమేంట్, కమ్యూనికేషన్ స్కిల్స్ ను పెంపొందించు కోవాలని అన్నారు. స్వాట్ అనాలిసిస్ ద్వారా మన శక్తిని మనం గుర్తించాలి.విద్యార్థులలో వ్యక్తిత్వవికాశం జరగాలంటే గురువులు విద్యార్థులచే మంచి పుస్తకాలు చదివించడం ద్వారానే అదిసాధ్యం కాబట్టి విద్యార్థిని విద్యార్థులుచే మంచి పుస్తకాలు చదివించాలన్నారు.ధర్మమార్గాన్ని ఆచరించేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపురం రాయల్ క్లబ్ అధ్యక్షులు వై.యన్. కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ డా. చినమిల్లి సత్యనారాయణ రావు మాట్లాడుతూ మంచి మాట, మృదువైన మాటలద్వారా ఇతరులను ఆకట్టుకోవచ్చుని, కెరీర్‌లో విజయం సాధించ వచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో రాయల్ క్లబ్ మెంబర్, జి.బి మెంబర్ మెంబర్ ఆర్.వి.సుబ్బారావు, వై.ఎన్. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చింతపల్లి కనకరావు, డీన్ డా. గంధం శ్రీ రామకృష్ణ, రాయల్ క్లబ్ మెంబర్ పోలిశెట్టి గణేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం అతిధిని ఘనంగా సత్కరించారు.

# రెండవ రోజుకు చేరిన అంగన్వాడీ కార్యకర్తల ధర్నా



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే అంగన్వాడీల మెరుగైన జీవనానికి కృషి చేస్తామని టిడిపి తాడేపల్లిగూడెం నియోజకవర్గ ఇన్చార్జి వలవల బాబ్జి భరోసానిచ్చారు. తాడేపల్లిగూడెం తహసిల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడీల ధర్నా బుధవారం రెండవ రోజు కొనసాగింది. వారికి బాబ్జి మద్దతు తెలియజేశారు. అంగన్వాడి యూనియన్ నాయకురాలు దీన స్వరూపా రాణి, టిడిపి నాయకులు రాంపండు, రాంబాబు, తేజ, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాతపాడులో వికసిత్ భారత్ సంకల్పయాత్ర



**మొగల్తూరు,మేజర్‌న్యూస్:** మండలం లోని పాతపాడు గ్రామపంచాయతీ లో వికసిత్ భారత్ సంకల్ప యాత్రబుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నర్సాపురం నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్, అండ్ జిల్లా వికాస్ బారత్ సంకల్పయాత్ర కన్వీనర్ పులపర్తి వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలనువివరించారు. బిజెపి మండల అధ్యక్షులు కౌరు శ్రీను వాసరావు ,జిల్లా యస్ సి మోర్చ ప్రధానన కార్యదర్శి: మారంపూడి రాము, మామిడి శెట్టి నరసింహారావు జిల్లా స్వచ్ఛభారత్ కన్వీనర్, పెచెట్టి శేకర్, గ్రామస్తులు పెద్దలు పాల్గొని మాట్లాడారు.సర్పంచ్ కోప్పడ ఉమా మహేశ్వర రావు ఎంపీటీసీ కోప్పడ శాంతి రత్న కుమారి, నోడల్ ఆఫీసర్ శ్యామ్యూల్ జాన్,మండల అధికారులు పాల్గొన్నారు.

సూర్య

పశ్చిమ గోదావరి

గురువారం,

14 డిశంబర్ 2023



# రెండవ రోజు కొనసాగిన అంగన్వాడీల నిరసన

**నరసాపురం,మేజర్‌న్యూస్ :**అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నరసాపురంలో వారి న్యాయమైన సమస్యల పరిష్కారం చేయాలని రెండవ రోజు అంబేద్కర్ సెంటర్లో రిలే నిరాహార దీక్ష చేపట్టారు ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు తలగం శెట్టి సత్యనారాయణ,సంఘీభావం తెలిపి రిలే నిరాహార దీక్షను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడి వర్కర్స్ కి కనీస వేతనం 26,000 చేయాలని పెన్షన్ గ్రాడ్యుటి కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కౌరు పెద్దరాజు మాట్లాడుతూ వీరు చేసే పోరాటానికి సంపూర్ణ మద్దతు పలుకుతున్నామని సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి పొన్నాడ రాము అంగన్వాడి యూనియన్ నాయకులు గుబ్బల రాజేశ్వరి, భోగేశ్వరి, జై౹శ్రీలక్ష్మి,గజ్జులవెంకటలక్ష్మి,ఆకులనీలిమ,జిరాహుల్,వెంకటలక్ష్మి,జి రత్నకుమారి, తదితరులు పాల్గొన్నారు.



# వేతనాల పెంపుపై రాష్ట్ర ప్రభుత్వం అబద్ధపు ప్రచారం

### అంగన్వాడిలకు మద్దతు తెలిపిన సర్పంచ్ నక్కా శ్యామలా సోని



**పెనుగొండ, మేజర్ న్యూస్:**గత రెండు రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్ల వేతనాలు పెంపుపై జగన్ ప్రభుత్వం అబద్ధాలు ప్రచారం చేస్తున్నదని సిఐటియు పెనుగొండ మండల అధ్యక్షుడు నాగిశెట్టి గంగారావు అన్నారు. మంగళవారం ముందుగా సమ్మె శిబిరం వద్దకు పెనుగొండ గ్రామ సర్పంచ్ శ్రీమతి నక్కా శ్యామలా సోని వచ్చి అంగన్వాడీలకు మద్దతుగా మాట్లాడారు. అనంతరం గంగారావు ప్రసంగిస్తూ వేతనాలపై రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు 2019 జూన్ 26న జీవో విడుదల చేసి అంగనవాడి టీచర్ కు రూ 7000 వేతనం నుండి రూ11,500 కు పెంచామని, ఆయాకు రూ 4500 వేతనం నుండి రూ 7000 కు వేతనాలు పెంచామని అబద్ధపు ప్రచారం చేయడం ప్రజలను తప్పు త్రోవ పట్టించడమేనని విమర్శించారు. అప్పటికే టీచర్లు రూ 10,500 చొప్పున, ఆయాలు రూ 6000 చొప్పున వేతనాలు జగన్ ప్రభుత్వం వచ్చేనాటికే తీసుకుంటూ ఉండగా ఈ రోజున వేతనాలు పెంచాలని సమ్మె చేస్తున్న అంగన్వాడీలకు 2019లో కేవలం రూ 1000 లు మాత్రమే పెంచి బాగా పెంచామని పత్రికలకు తప్పుడు సమాచారం ఇవ్వడం చాలా దుర్మార్గమైన విషయమని అన్నారు. ఆ రోజు వేతనాలు పెంచుతూ అంగనవాడి అక్కచెల్లెళ్లకు తెలంగాణ ప్రభుత్వ వేతనాలు పై మరో 1000 రూపాయలు అదనంగానే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వేతనాలు పెంచుతుందని ఇచ్చిన హామీ అమలు చేయాలని దశలు వారీగా పలు దఫాలు ప్రభుత్వానికి అనేక విన్నపాలు చేసిన తరువాతే గత్యంతరం లేని పరిస్థితిలో అంగన్వాడీలు రోడ్డెక్కారని ఆయన వివరించారు. ప్రభుత్వం సానుకూలంగా సమస్యలు పరిష్కారం చేసే దిశలో కృషి చేస్తే వెంటనే విధులకు హాజరవుతారని అన్నారు. ప్రభుత్వం సానుకూలంగా ఆలోచించకుండా బెదిరింపు, భయపెట్టే ఆలోచన చేస్తే అంగన్వాడీలు సమ్మె మరింత ఉధృతం చేస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్ల ప్రాజెక్టు లీడర్ కే.తులసి, సిఐటియు నాయకులు మాదాసు నాగేశ్వరరావు, అంగన్వాడీలు ఉషశ్రీ, నాగలక్ష్మి, భవాని, మణి, విజయ, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## 15వ తేదీ నుంచి సుబ్రహ్మణ్యస్వామి కళ్యాణ మహోత్సవములు



ద్వారకాతిరుమల, మేజర్‌న్యూస్: చిన్న వెంకన్న ఆలయానికి ఉప ఆలయమైన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయంలో ఈనెల 15 నుంచి 21 వరకు స్వామి కళ్యాణ మహోత్సవములు వైభవముగా ప్రారంభించినట్లు ఆలయ వర్గాలు తెలిపాయి. వీటిని పురస్కరించుకుని ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిది తున్నారు. శుక్రవారం ఉదయం 9 గంటలకు స్వామివారిని పెండ్లి కుమారుని గాను అమ్మవార్లను పెండ్లి కుమార్తెలుగాను చేయడంతో ఉత్సవాలకు శ్రీకారం చుడతారు. 16న పుణ్యాహవాచన, అంకురార్పణ, ధ్వజారోహణ, అగ్ని ప్రతిష్టాపన,17న అభిషేకము, అమ్మవార్లకు కుంకుమార్చన, నిత్యోపాసన, 18న రాత్రి 7 గంటల ప్రాంతంలో స్వామివారి దివ్య కళ్యాణ మహోత్సవము అనంతరం గ్రామోత్సవాన్ని నిర్వహిస్తామని ఆలయ ఈవో వేంద్ర త్రినాధరావు తెలిపారు. 19 నెమలి వాహనంపై స్వామి బ్రహ్మోత్సవము, 20న వసంతోత్సవము, ధ్వజ అవరోహణ, శ్రీ మహా పూర్ణాహుతి, 21న రాత్రి ద్వాదశ కోవెల ప్రదర్శనలు, శ్రీ పుష్పయాగోత్సవముతో ఉత్సవాలు పరిసమాప్తమవుతాయని వివరించారు.

## మానవత్వం చాటుకున్న జనసేన ఇంచార్జ్ బొలిశెట్టి





**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్:** తాడేపల్లిగూడెం రూరల్ మండలం కొమ్ము గూడెం గ్రామానికి చెందిన చంద్రు శీను, వీరపాలెం గ్రామానికి చెందిన గంజిదాస్ ఇరువురు ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాలను పరామర్శించి వివిధ అనారోగ్య కారణాలతో మృతి చెందిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఇరువురి కుటుంబాలకు 5 వేల రూపాయలు చొప్పున ఆర్థిక సాయం, నిత్యవసర సరుకులు అందించారు. అనంతరం ఆరుళ్ళ గ్రామానికి చెందిన తాడేపల్లి సురేష్ అనే యువకునికి గ్రానైట్ పడి గాయాలపాలవగా చికిత్స నిమిత్తం 5 వేల రూపాయలు ఆర్థిక సాయం, నిత్యవసర సరుకులు బొలిశెట్టి శ్రీనివాస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం మండల రూరల్ అధ్యక్షులు అడప ప్రసాద్, మట్ట రామకృష్ణ, కోట శ్రీరామ్, యంత్రపాతి రాజు, మాదాసు ఇందు,చపాల రమేష్, అత్తిలి బాబీ, అడ్డగర్ల సూరి, నల్లగంచు రాంబాబు, అడబాల మురళి, మద్దాల నరసింహ, పిడుగు రామ్మోహన్ బ్రదర్స్, గట్టిం నాని, సుర్పణ శ్రీను, ఎస్ శ్రీను, సత్యనారాయణ, కామిశెట్టి శ్రీను, సల్మాన్ రాజ్, మరియు జనసేన నాయకులు జనసైనికులు వీర మహిళలు పాల్గొన్నారు.

## యువత క్రీడా స్ఫూర్తి పెంపొందించుకోవాలి

### ప్రభుత్వ విప్ ముదునూరి



**మొగల్తూరు,మేజర్‌న్యూస్:**యువత క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. మండలంలోని శేరేపాలెం, కొత్తపాలెం, మొగల్తూరు1 సచివాలయంలకు సంబంధించిన ఆడుదాం ఆంధ్ర కిట్లను మొగల్తూరు 1, సచివాలయం వద్ద బుధవారం ఆయనఅందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువతలో క్రీడా స్ఫూర్తి పెంపొందించడమే ఆడుదాం ఆంధ్ర ముఖ్య ఉద్దేశమని ఆయన అన్నారు. యువత అన్ని రంగాల్లోనూ ముందు ఉండాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 15 నుండి చేపడుతున్న ఆడుదాం ఆంధ్రను యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రీడాకారులు ప్రతిభను వెలుగు తీయటానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమమును కు శ్రీకారం చుట్టడం జరిగిందని ఆయన అన్నారు. ఈ ఆడుదాం ఆంధ్ర ద్వారా యువత ప్రతిభను గుర్తించి జాతీయ అంతర్జాతీయ వేదికలపై పోటీపడేలా తీర్చిదిద్దటం వారిలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించటమే ఆడుదాం ఆంధ్ర లక్ష్యమని ప్రసాదరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి తిరుమని బాబ్జి , వైస్ ఎంపీపీలు కైలా సుబ్బారావు, కవురు మహాలక్ష్మి, సర్పంచ్ పడవల మేరీ సత్యనారాయణ, దూసనపూడి దొరబాబు, కుక్కల కృష్ణమోహన్, లోకం నాని, కర్రీ ఏసుబాబు, రేవు రాంబాబు, తన్నేటి గిరి, వేగి బాబి, పాల రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సేవకి అధికారం అవసరం లేదు

### మనసున్న మంచి మనిషి కరాటం రాంబాబు



**బుట్టాయిగూడెం, మేజర్‌న్యూస్:** ప్రజా సేవ చేయడానికి అధికారం అవసరం లేదని మరో మారు నిరూపించారు మాజీ డిసిసిబి చైర్మన్ కరాటం రాంబాబు. గతంలో ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి ఆయన ఎనలేని సేవలు అందించి అభివృద్ధి ప్రదాతగా నిలిచారు. అద్వానంగా ఉన్న బుట్టాయిగూడెం జంగారెడ్డిగూడెం ప్రధాన రహదారి అధ్వానంగా తయారై ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రజలు ఎలా ఉంటే మాకెందుకు అనుకున్నారో ఏమోగానీ అధికారులు గానీ ప్రజా ప్రతినిధులు గాని పట్టించుకున్న పాపానికి పోలేదు. నిత్యం ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతుం డడంతో ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని కరాటం రాంబాబు తన సొంత ఖర్చులతో బుట్టాయిగూడెం నుండి సుమారు జంగారెడ్డిగూడెం వరకు ఉన్న పెద్ద పెద్ద గోతులను పుడ్చించారు. ప్రజల మనిషి అంటే ఇలా ఉండాలి కానీ పట్టించుకోకుండా తిరిగే వాళ్ళు ఎలా నాయకులవుతారు అంటూ స్థానిక ప్రజలు వాపోతున్నారు. ఏజెన్సీ ప్రాంతాన్ని అభివృద్ధి చేసింది కూడా కరాటం రాంబాబు అంటూ ప్రజలు గుర్తు తెచ్చుకుంటున్నారు.

## రాజమండ్రిలో తెలుగు మహాసభలు



**పాలకొల్లు, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ తెలుగు మహాసభలకు ఆంధ్రమేవ జయతే నినాదంతో రానున్న 2024' జనవరి' 5,6,7 తేదీలలో రాజమహేంద్రవరం చైతన్య విద్యా సంస్థలు ,గెయిట్ కళాశాల ప్రాంగణంలో జరుగుతాయని,ఆంధ్ర సారస్వత పరిషత్తు, చైతన్య విద్యా సంస్థలు సంయుక్తంగా ఈ ప్రపంచ తెలుగు మహాసభలను నిర్వహిస్తున్నవి.కావున తెలుగు భాషాభిమానులు, భాషా పండితులు, కవులు కళాకారులు, ఉపాధ్యాయులు విద్యార్థులు,తెలుగు భాషాభివృద్ధికి ఇతోధికంగా కృషి చేస్తున్న వారందరూ సభలలో పాల్గొనవలసినదిగా కోరుతూ పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షులు డా, గజల్ శ్రీనివాస్, చీఫ్ కన్వీనర్ డా కేశిరాజు రాంప్రసాద్ సూచనల మేరకు, స్థానిక మాంటిస్సోరీ విద్యా సంస్థల ప్రాంగణంలో ఆహ్వాన పత్రాలు ఆవిష్కరించారు,తొలి ఆహ్వాన పత్రికను ప్రచార కార్యదర్శి పెద్దిరాజు కోలాటి , కమిటీ సభ్యుల చేతుల మీదుగా మాంటిస్సోరీ విద్యా సంస్థల డైరెక్టర్ డా. కె.వి.కృష్ణ వర్మ తెలిపారు,ఈ కార్యక్రమంలో పరిషత్తు సభ్యులు కె.వాసు, చేగొండి రంగారావు,పుత్సల నాగలింగేశ్వర రావు,మామిడిశెట్టి శ్రీనివాస్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు,

## ఓటు హక్కు పై అవగాహన ర్యాలీ



**కొయ్యలగూడెం,మేజర్ న్యూస్:** 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలని తాసిల్దార్ పి నాగమణి పేర్కొన్నారు, మండలంలో సరిపల్లి గ్రామంలో ఓటు హక్కు పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటు హక్కుకు ఉన్న విలువను ప్రతి కుటుంబంలో తెలియజేయాలని గ్రామాలలో తమ ఇళ్ల చుట్టూ ఉన్న 18 సంవత్సరాలు వయసు నిండిన యువతి, యువకులకు ఓటు హక్కు పై అవగాహన కలిగించి నూతన ఓటు నమోదుచేసుకోవాల్సిందిగా తెలియచేయాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ మణిదీవ్య, వీఆర్వో అడపా రాంబాబు,సచివాలయ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల ఆందోళనకు మాజీ ఎమ్మెల్యే చింతమనేని మద్దతు



**పెదవేగి,మేజర్‌న్యూస్:**అంగన్వాడీల నిరసనకు దెందులూరు మాజీ ఎంఎల్ఏ చింతమనేని ప్రభాకర్ బుధవారం మద్దతు తెలిపారు. అంగన్వాడీలు చేస్తున్న నిరసన ధర్నాలకు అండగా ఉంటానని చింతమనేని ప్రభాకర్ అన్నారు. బుధవారంపెదవేగిలో రెండురోజులుగా అంగన్వాడీ వర్కర్ లు చేస్తున్న నిరసన శిబిరానికి చేరుకుని వారికి మద్దతు ప్రకటించారు. అంగన్వాడీలు తలుచుకుంటే ప్రభుత్వాలనే కూల్చేస్తాయని అన్నారు. ధైర్యంగా ఉండండి మీ వెనుక టి డి పి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మీ న్యాయమైన డిమాండ్లు ప్రభుత్వం తప్పని సరిగా పరిష్కరిస్తుందని చెప్పారు. ఎన్నికలు దగ్గర పడ్డాయని మీసమస్యలు తప్పనిసరిగా పరిష్కరించే సమయం ప్రభుత్వానికి ఆసన్నమైందని చింతమనేని అంగన్వాడీలతో అన్నారు. కనీస వేతనం 26 వేల రూపాయలు. నాణ్యమైన వంట సరకులు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటి ఇవ్వాలని. జిపిఆర్ఎస్ యాప్ రద్దు చేయాలని. రిటైర్మెంట్ బెనిఫిట్ గా 5లక్షలు ఇవ్వాలని .వేతనంలో సగం పెన్షన్‌గా అందించాలని. ఐసిడిఎస్‌కి బడ్జెట్ పెంచాలని. మినీ అంగన్వాడీ సెంటర్‌లను మెయిన్ సెంటర్‌లుగా అప్ గ్రేడ్ చెయ్యాలని. ఇంటి అద్దె బకాయిలు .బిల్లులు వెంటనే చెల్లించాలనిఈ నిరసన కార్యక్రమంలో అంగన్వాడీలతో బాటు దెందులూరు మాజీ ఎంఎల్ఏ చింతమనేని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు తాతా సత్యనారాయణ. సిపిఎం నాయకులు కె. శ్రీనివాస్ ప్రజా సంఘాల నాయకులు పెదవేగి మండల పరిధిలో పనిచేసే అంగన్వాడీ వర్కర్‌లు హెల్పర్ లు పాల్గొన్నారు.

# ప్రభుత్వం దిగివచ్చే వరకు ఉద్యమం..

### సిపిఎం,సిఐటియు



**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:** అంగన్వాడీ సమస్యలు పరిష్కారం అయ్యేవరకు ఉద్యమం కొనసాగుతుందని సిపిఎం,సిఐటియు నాయకులు సత్తు కోటేశ్వరావు, ముత్యాల నరేష్ తెలిపారు. స్థానిక తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో మండలానికి చెందిన అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు రెండవ రోజు సమ్మె చేపట్టారు. దీంతో మండలంల్లో ఉన్న అంగన్వాడీ కేంద్రాలు మూతపడ్డాయి. ఎంపీడీవో పి.శంకర్రావుకుతమ డిమాండ్స్ తెలుపగా, ఎంపీడీవో అంగన్వాడి కేంద్రం తాళాలు ఇవ్వాల్సిందిగా కోరగా, అంగన్వాడి కార్యకర్తలు ఈ సమ్మె విజయవంతం అయ్యే వరకు, తమ కోర్కెలు,హక్కులు తీరేవరకు ఇవ్వబోమని యూనియన్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం,సిఐటియు నాయకులు మాట్లాడుతూ అంగన్వాడీలు అడుగుతున్నది న్యాయమైన సమస్యలని, పాదయాత్ర సమయంలో జగన్మోహన్ రెడ్డి అంగన్వాడి కార్యకర్తలకు ఇచ్చిన హామీలను మాత్రమే అమలు చేయాలని, వారు అడుగుతున్నారని, నాలుగున్నర ఏళ్ళు అయినా జగన్ వాటి గురించి పట్టించుకో వడం లేదన్నారు. చెప్పిన మాటను ఆచరణలో పెట్టకుంటే భవిష్యత్తులో ఉద్యమం ఉధృతం అవుతుందని హెచ్చరిం చారు. అంగన్వాడీలు ఆడవాళ్లే కదా అని చిన్నచూపు చూస్తే, తెలంగాణలో అధికార పార్టీకి ఏ గతి పట్టిందో ఆంధ్ర రాష్ట్రంలో కూడా అదే గతి పడుతుందని హెచ్చరించారు. అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, కేంద్రాలను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సంఘం నాయకులు యు అన్నమ్మ,సంతోష రూప, బి జ్యోతి, సిహెచ్ పుల్లమ్మ,, రాజ్యలక్ష్మి, పుష్పరాజ్యం, అనురాధ,సుభాషిని కరుణ మరియు సిఐటియు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జగన్ మళ్ళీ అధికారంలోకి వస్తే గాలికి పన్ను - ఎమ్మెల్యే నిమ్మల



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** సీఎం జగన్ మళ్లీ అధికారంలోకి వస్తే మనం పీల్చేగాలికి, జుట్టుకు, కట్టుకునే బట్టకు పన్ను వేస్తారని అన్ని వర్గాల ప్రజలు భయపడిపోతున్నారని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు అన్నారు. ఆయన బుధవారం స్థానిక 31 వ వార్డులో జరిగిన బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో టిడిపి నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి పథకాల వివరాలను నమోదు తో పాటు బాండులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామానాయుడు మాట్లాడుతూ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమానికి ప్రజల్లో మంచి ఆదరణ కనిపిస్తుంది అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో అన్ని రకాల నిత్యవసర సరుకులు, వస్తువుల ధరల పెరుగుదల తో పాటు చెత్తకు పన్ను, విద్యుత్ చార్జీలు, వంట గ్యాస్, డీజిల్ పెట్రోల్ ఇలా అన్ని రకాల ధరలు పెరిగాయి అన్నారు. మరీ ముఖ్యంగా అమ్మ ఒడి, చేయూత, పెన్షన్,రేషన్ వంటి సంక్షేమ పథకాలు కూడా ఏడాదిపాటి ఇచ్చి అనేక సాకులతో తొలగించడం జరిగిందన్నారు. నేడు జగన కు ఓటు వేసిన ప్రజల పరిస్థితి దుర్భరంగా మారిందన్నారు. వచ్చే టిడిపి జనసేన కూటమి ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఇంట్లో ఎంతమంది మహిళలు ఉన్న రూ 18 చొప్పున , చదువుకునే పిల్లలకు 15000 చొప్పున, నిరుద్యోగ యువకులకు ఉద్యోగ ఉద్యోగ అవకాసం, వచ్చేవరకు నెలకు నిరుద్యోగ భృతిగా 3000, మూడు ఉచిత వంట గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటివి అమలు చేస్తామన్నారు.

## 27 దళిత స్కీములను ప్రభుత్వం అమలు చేయాలి - ఎమ్మెల్యే నిమ్మల డిమాండ్



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** వైసీపీ ప్రభుత్వంలో రద్దయిన 27 దళిత స్కీములను అమలు చేయాలని ఒత్తిడి తెచ్చేలా పాలకొల్లు నియోజకవర్గ దళిత ప్రాంతాల్లో ఇంటింటి ప్రచార కార్యక్రమం తలపెట్టినట్లు పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు తెలిపారు. స్థానిక తన కార్యాలయంలో బుధవారం రద్దయిన 27 దళిత స్కీములను అమలు చేయాలనే కరపత్రాలను టిడిపి దళిత నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామానాయుడు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో దళితుల స్కీమ్ రద్దు చేయడమే కాకుండా దాడులు, అత్యాచారాలు, హత్యలు, శిరోముండనాలు వంటివి పెరిగాయన్నారు. ప్రధానంగా ఎస్సీ ఉప ప్రణాళిక నిధులనునిర్వీర్యం చేసిందన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో ఎస్సీ ఉప ప్రణాళిక కింద రూ 45 కోట్లతో పాలకొల్లు పట్టణంలోని దళితవార్డుల్లోనూ, రూ 140 కోట్లతో పాలకొల్లు నియోజకవర్గంలో దళిత గ్రామాల్లోనూ మొత్తంగా రూ 285 కోట్ల అభివృద్ధి పనులు జరిగితే ఈ ప్రభుత్వ నాలుగున్నర సంవత్సరాలలో ఒక్క పైసా పని కూడా నోచుకోలేదన్నారు. ఇప్పటికైనా దళిత ఓట్లతో అధికారంలోకి వచ్చిన ఈ ప్రభుత్వం దళిత స్కీములు అమలుతో పాటు ఎస్సీ ఉప ప్రణాళిక నిధులను కేటాయించాలనిఎమ్మెల్యే రామానాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ నాయకులు. తాళ్ళ నాగరాజు, మతా రత్న రాజు, మాధవ, సత్యనారాయణ తదితర నాయకులుపాల్గొన్నారు.

## షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ

### టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అంద్రాజు శ్రీనివాసరావు



**కలిదిండి, మేజర్ న్యూస్:** కలిదిండి మండలం పెదలంక గ్రామ పంచాయతీ అప్పారావుపేటలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అంద్రాజు శ్రీనివాసరావు. జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ చక్రవర్తి .""బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ" కార్యక్రమంలో మహిళలకు హామీ పత్రాల ఇచ్చి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి గా అధికారంలోకి రాగానే మహిళల సంక్షేమానికి పెద్ద పేట వేసి మహిళలకు..తల్లికి వందనం పేరుతో ఇంట్లో చదువుకునే పిల్లలకు ఒక్కక్కరికి సంవత్సరములకు15.000 చొప్పున. ఆడబిడ్డ నిధి నుండి 18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్క స్త్రీకి నెలకు 1500 దీపం పథకం పేరుతో ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం లాంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తామని మహిళలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బళ్ళ రాజు. పంచాయతీ వార్డు మెంబర్ నక్క శ్రీనివాస్ .తెలుగుదేశం పార్టీ నాయకులు ముడెడ్ల పురుషోత్తం. చలుమూరి రామకృష్ణ చొక్కాకుల సూర్యనారాయణ. నగుదు రామకృష్ణ. కోకా కృష్ణ .బొడ్డు వెంకటరావు, మాదిరెడ్డి శ్రీనివాసరావు. తదితరులు పాల్గొన్నారు.

# నిత్యం ప్రమాదాల రోడ్



పెనుమంట్ర, మేజర్ న్యూస్ : ఆలమూరు రైస్ మిల్లు వద్ద మంగళవారం రాత్రి ఎదురురుగా మోటారు సైకిల్ ఢీకొన్న సంఘటనలో ఓడూరు గ్రామానికి చెందిన ఎస్.దానయ్య, వైజాగ్ కి చెందిన జి.రాజు తీవ్రంగా గాయపడటంతో స్థానికులు స్పందించి పెనుమంట్ర 108 అత్యవసర వాహనానికి సమాచారం అందించడంతో సమాచారం అందుకున్న 108 సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని ఏమర్జెని టెక్నీషియన్ బాలకృష్ణ,పైలట్ మహేష్ ప్రథమ చికిత్స చేసి తణుకు ప్రైవేట్ హాస్పిటల్ తరలించారు, గాయపడిన వారిలో ఒకరి పరిస్థితి విషమం గా ఉంది తరచు ఈ రోడ్‌లో ప్రమాదాలు జరుగుతున్న కనీసం భగ్శ్వరం కాలువ దగ్గర రోడ్ మరమ్మతులు చేయటం లేదు కాంట్రాక్టర్ ను అడిగే నాధుడు లేరు అని వాహనదారులు గగ్గోలు పెడుతున్నారు,

కోమటి చెరువు పుంత సెంటర్లో హెూటల్స్ దగ్గర లారీలు రోడ్ మీద ఆపిన పట్టిచుకొనే వారు లేరని వాహనదారులు అంటున్నారు ఈ లైన్‌లో రెండు పెట్రోల్ బంక్ దగ్గర కనీసం స్పీడ్ బేకరులుఅయ్యినవేయండిఅనివాహనదారులు,స్థానికులు కోరుతున్నారు.